ఎమ్మెల్యే 'చింతా'కు అభినందనలు

సదాశివపేట, డిసెంబర్ 4 : సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా చింతా ప్రభాకర్ గెలుపొందారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చింతాప్రభాకర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో ప్రజల మధ్యే ఉండి ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. పద్మశాలీ సంఘం, ఆర్యవైశ్య సంఘం సభ్యులు చింతా ప్రభాకర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రదాన కార్యదర్శి హరిపోద్దీన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాండునాయక్, ఆత్మకమిటీ డైరక్టర్ సయ్యద్ ఆరీఫ్, మైనార్టీ నాయకులు బాబా ఫర్నిచర్ మహ్మద్ ఇబ్రహీం, జహంగీర్, రమేశ్, మధు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు అభినందనలు తెలుపుతున్న బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు

వీరభద్రస్వామి ఆలయంలో కార్తీకపూజలు

గుమ్మడిదల, డిసెంబర్ 4 : జిల్లాలోని సుప్రసిద్ధ శైవక్షేత్రమైన బొంతపల్లి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో కార్తిక పూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం మండలంలోని వీరన్నగూడెం వీరభద్రస్వామి ఆలయంలో ఈవో శశిధర్‌గుప్తా, జూనియర్ అసిస్టెంట్ సోమయ్య పర్యవేక్షణలో భక్తులు కార్తిక పూజలను నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో కార్తిక దీపాలను వెలిగించారు. సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు, రుద్రాభిషేకాలు చేశారు. భక్తులు వీరభద్రస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, బిల్వార్చన నిర్వహించారు. అమ్మవారి వద్ద కుంకుమార్చనలు చేశారు.

వీరభద్రస్వామి ఆలయంలో కార్తీకదీపాలు వెలిగిస్తున్న భక్తులు

మట్టితో అనేక ప్రయోజనాలు

కంగ్టి, డిసెంబర్ 4 : మట్టితో అనేక ప్రయోజనాలు చేకూరుతాయని వాటర్ సంస్థ మేనేజర్ రవిప్రసాద్ అన్నారు. సోమవారం కంగ్టిలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మట్టితో కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ నెల 5న ప్రపంచ నేల దినోత్సవం ఉన్నందున విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు వెల్లడించారు. మట్టిని కాపాడుకోవాలని, దీంతో ఎన్నో లాభాలు ఉన్నాయని తెలిపారు. మంగళవారం కంగ్టిలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు మట్టి ప్రయోజనాలను ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మట్టిపై అవగాహన కల్పిస్తున్న వాటర్‌సంస్థ మేనేజర్ రవిప్రసాద్

నాయకులకు ధైర్యమిచ్చిన భూపాల్‌రెడ్డి

సిర్గాపూర్, డిసెంబర్ 4 : పార్టీ ఓటమి పై నిరాశ చెందొద్దని అందరికీ అండగా నిలబడతానని, మహరెడ్డి భూపాల్‌రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. సోమవారం నారాయణఖేడ్‌లోని క్యాంపు కార్యాలయంలో భూపాల్‌రెడ్డిని నాయకులు, కార్యకర్తలు కలిసారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని సూచించారు. మండలంలో కాంగ్రెస్‌కు గట్టి పోటీ ఇచ్చామని భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి కూడా కలిసారు. కార్యక్రమంలో నాయకులు, యాదవరావు, రాజాగౌడ్, నర్సాగౌడ్, రజాక్, జబ్బార్, వసిం, ఇస్మాయిల్, పాషా, మక్సూద్, నర్సింహులు, రహిం, కలిం, పండరి, సజ్జత్, పండరి, అంజాగౌడ్ పాల్గొన్నారు.

బలం బలగం మీరే

- అందరికి అందుబాటులో ఉండి సేవ చేస్తా
- గెలుపునకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు
- జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సన్మానిస్తున్న బీఆర్ఎస్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు

న్యాల్‌కల్, డిసెంబర్ 4: జహీరాబాద్ అసెంబ్లీ స్థానానికి పోటీ చేసిన తనను ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని మామిడ్గి-న్యామతాబాద్ గ్రామ శివారులోని ఎస్ఎస్వీ రెస్టారెంట్‌లోని కన్వెన్షన్ హాల్‌లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొనింటి మాణిక్‌రావుకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు శాలువ కప్పి పూలమాలలతో సన్మానించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ తన గెలుపునకు కలిసి కట్టు గా పనిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తన బలం, బలగం మండల ప్రజలేనని, వారి ఆశీర్వాదాలు ఎప్పటికీ తనతోనే ఉంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓడిపోయిందని బాధపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు మార్పు కోరుకున్నారని, హుందాగా అంగీకరించాలన్నారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ తిరిగి ప్రజా సేవ కు అంకితమవుతున్నదన్నారు. ఎల్లవేళల ప్రజలు, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి సేవచేస్తానన్నారు. తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానన్నారు. సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా సహకార సంఘం చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, ఎంపీపీ వైస్ చైర్మన్ గౌసోద్దీన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే 'గూడెం'కు అభినందనల వెల్లువ

పటాన్‌చెరు/బొల్లారం/రామచంద్రాపురం/అమీన్‌పూర్/ గుమ్మడిదల, డిసెంబర్ 4 : పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి అభినందనల వెల్లువ పోటెత్తింది. అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు, ఎమ్మెల్యేను సత్కరించారు. సోమవారం ఉదయం నుంచే ఎమ్మెల్యేను అభినందించేందుకు ప్రజలు క్యూ కట్టారు. భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలు ఎమ్మెల్యేకు మళ్లీ మూడో మారు గెలిచినందుకు అభినందించారు. ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించారు. గజమాలలు వేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అధికారులు, వ్యాపారులు, మహిళా సంఘాల నాయకులు, పాత్రికేయులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై నమ్మకంతో, సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి తనను మూడో మారు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

మీ ఆశీస్సులతో గెలిచినందుకు గర్వంగా ఉందన్నారు. మీకు మరింత గొప్పగా సేవలందిస్తానని చెప్పారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పటాన్‌చెరును అభివృద్ధిలో నంబర్ వన్ చేస్తానన్నారు. ఎప్పుడు ప్రజాసేవలో ఉంటానని హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని సత్కరిస్తున్న ప్రజలు, నాయకులు



ఎమ్మెల్యే గూడెంకు శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

బొల్లారం : గెలుపు సంకేతాన్ని మహిళ చూపుతున్న చైర్‌పర్సన్ రోజా బాల్‌రెడ్డి

గుమ్మడిదల : ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ మండల నాయకులు



రామచంద్రాపురం : ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్లు సింధూఆదర్శ్‌రెడ్డి, కార్పొరేటర్ పుష్పానగేశ్

ఎమ్మెల్యే అరికపూడి గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు

జిన్నారం, నవంబర్ 4: రాష్ట్రస్థాయిలో జరిగే బాస్కెట్ బాల్ పోటీలకు సంగారెడ్డి జిల్లా జట్టు నుంచి జిన్నారం గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ప్రాతినిధ్యం వహించనున్నారని ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. అండర్ 12 సబ్ జూనియర్ విభాగంలో విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో బాస్కెట్ బాల్ ఆడనున్నారని ప్రిన్సిపాల్ సోమవారం తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన యువరాజ్, జగన్, నవదీప్, హృత్విక్, గోవర్ధన్, దినేశ్ విద్యార్థులు గురుకులంలో ఏడో తరగతి చదువుతున్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి, కోచ్ బాల్‌రాజ్ అభినందించారు. త్వరలో రాష్ట్ర స్థాయి పోటీలలో సంగారెడ్డి జిల్లా తరపున విద్యార్థులు ఆడనున్నారు.

క్రికెట్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

అండర్ 17 ఎస్‌జీఎఫ్ స్టేట్ మీట్‌కు గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈనెల 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు జరిగే క్రికెట్ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు తరపున ఆడనున్నారన్నారు. ఎంపికైన విద్యార్థులు కే. ప్రతాప్, టీ. జశ్వంత్‌ను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను గురుకులాల సెక్రటరీ నవీన్ నిఖోలస్, స్పోర్ట్స్‌ఆఫీసర్ రవి కుమార్, కోచ్ మహేశ్ అభినందించారు.